# రంగూన్ రౌడీ కాదు—

శ్రీ కాకరపర్తి విశ్వనాధరావు

ఆవేళ ఆదివారం ఆఫీసుకు శెలవుఅవడంచేత నేను మామూలుగా నా యింటిలో కూర్చొని పత్రిక చదువుచుంటిని. కాని యింతలో నా కండ్లుమూసుకొని పోవుటచేత నిద్ర కాగలేకపోతిని. నా యెదురు గుండా ఒకరూములో ఒకాయన ఎవరికోసమో నిరీక్షించుచు కుర్చీలో కూర్చొని వైస్రాయి సిగరెట్టు వెలిగించెను. యింతలో అక్కడకు ఒకాయన సిల్కు గూడ కట్టుతో వుంగ్రాలు కాపుతో ముక్కుదగ్గర జోరీగలు వ్రాలినట్లువున్న మీసముతో లావుగా ఎర్రగావున్న ఒకాయనవచ్చి ఆ కూర్చొన్నవానితో గుడ్ బై బ్రదర్ ఎప్పుడువచ్చితివిఅన్నాడు. ఆ కూర్చొన్నఆయనలేచి సేకండ్ యిచ్చుచు, కుబేర్, కం హియర్, నీతోటి ఒకమాట చెప్పటకు వచ్చాను అన్నాడు. 'యింద్రుడు' వాట్ న్యూస్ అన్నాడు. కుబేరుడు, ఏముంది యీ ఎడ్వర్ టేజ్ మెంటు చూచినావా. ఏలాగైనా మనకంటె తెలివైనవాడు. అందుకనే వాడు డైరెక్టర్ కు తగివున్నాడు అన్నాడు యింద్రుడు కొంచము అసూయాభావముతో. ఏమిటి ఆ కంగారు ఎవడూ బాబూ యీ రోజులలో అందులో యీ స్వర్గపాతాళలోకములో అంత తెలివైన బుర్ర యిది మర్త్యలోకము కాదు ఫిలుములు తీయుటకుఅన్నాడు. కుబేరుడు. ఏమో యిప్పటివరకు ఎవరూ బయలుదేర లేదు. ఇక్కడ ఇదే ప్రారంభము ఫిలుములు తీయుటకు. ఇందుచేత ఫిలుములు ఏమిటో ఏలాగునో తియ్యడం కూడా తెలియదు. ఎవరికేను అన్నాడు దేవేంద్రుడు. ఏపనికైనా భూలోకమే తగునన్నాడు, కుబేరుడు. కాని మనము మర్త్యలోకమును అంత నీచకముగా చూస్తాము. కాని వాళ్లయొక్క తెలివితేటలలో అవసరమైనా లేదు. మనవాళ్లకి యింతకీ యిక్కడ కూడా నిరుద్యోగసమస్య ఎక్కువయింది. అందుచేత యీ ద్వారానైనా కాస్త సంపాదించుకుంటే నయమని కొత్తతోవతొక్కేడు యముడు అన్నాడు యింద్రుడు. ఏమిటి యిక్కడ యిప్పుడు ఫిలుములు తీస్తుంటా ఎముడా, కొత్తసంగతీ అతనికి యీ ఆలోచన ఎవరుచెప్పారు అన్నాడు, కుబేరుడు. దీనికి ఒకరు చెప్పేదేమిటి డబ్బుకోసము తన వుద్యోగమునకు రాజీనామా యిచ్చి యిండిపెండెంటుగా ఉండాలని యీ బిజినెస్సు పెట్టాడు, అన్నాడు. యింద్రుడు, ఏమిఫిలుము తీస్తున్నాడు అన్నాడు కుబేరుడు. యమలోక రౌడి అన్నాడు. యింద్రుడు ఏమిటి రంగూన్ రౌడీలాగ ఎమలోకరౌడీ ఏమిటి? ఒక భగవంతుని కథా కాదు వల్లకాదూ కాదు. నాన్ సెన్స్ అన్నాడు, విసుగుతో. ఆ ఆలాగనకు మానవులకు మనము భగవంతులమై యుండి మనకథలను మనమే తీయడమేమిటి. అదీకాకుండా ఇది ఒక సాంఘిక చిత్రము. దీనికి ప్రాక్టీస్ యిచ్చేకొరకు యాక్టర్లను భూలోకము నుండి తెప్పించాడు, అన్నాడు యింద్రుడు. ఏ ఏక్టర్లను ఎందుకుఆమాత్రం మనం అభినయించలేమూ అన్నాడు కుబేరుడు. ఆ అదేమిమాట ఆలాగనకు రౌడీపాత్ర అభినయించుట చాలా కష్టము దానికోసము ప్రత్యేకముగా దొమ్మేటి సూర్యనారాయణగారిని యిక్కడికి ప్రాక్టీస్ యిచ్చేకొరకు ఆహ్వానించాడు అన్నాడు యింద్రుడు. అయితే నాయికాపాత్ర దానికి తగినజోడీ వుండవద్దూ అభినయానికన్నాడు, కుబేరుడు. అందుకనే గాదుటోయి • సినిమాతార రామతిలకమును బుక్ చేసేడు. తారాగణము అంతా తగిన సమర్ధులే. షూటింగు పూర్తి అయినది. ఇదిగో చూడు అంటూ పేపరు చేతికిచ్చాడు ఎడ్వర్ టేజ్ మెంటు చదవమని. ఆరోజులలో భూలోకములో లాగే అక్కడకూడా అశుచి అనే పత్రిక చాలా ప్రసిద్ధి అందులో

సంగతులు చదవడం మొదలు పెట్టాడు, కుబేరుడు. అనాథప్రేత ఫిలింకంపెనీవారి యమలోక రౌడీ, అన్ని కేంద్రములలో ఒకేసారి విడుదల తేదీకై నిరీక్షించుడు. మీరు ఎప్పుడెప్పుడని నిరీక్షించుచున్న యమలోక రౌడీ వచ్చుచున్నాడు. కూతొంటికూనీ నిలబడితే కూనీ, పాపభీతిఅనక పరువుమర్యాదలనక పరమఛండాలుడై ప్రవర్తించినరౌడీ. వావివరసలులేని దుర్మార్గుడు. ఆఖరుకు ఆత్మహత్యకు పాల్పడిన హంతకుడు మీ దగ్గరకు వచ్చుచున్నాడు. త్వరలో విడుదల కానున్నది సాంఘికచిత్రం. తేదీకై నిరీక్షించుడు.

డైరక్టర్: మిస్టర్ B. A. A. S. యముడు.
మ్యూజికల్ డైరక్టర్: Ra. M. నారద.
శబ్దగ్రాహకుడు: K. P. మారుతి.
సహాయదర్శకుడు: M. R. సుగ్రీవ.
ఫోటోగ్రాఫీ: R. V. O. జాంబవంత.
తబాలిస్టు: మాస్టర్ బకా.
హార్మోనిస్టు: R. G. తుంబర.
కథకుడు: మాస్టర్ సూతా.
సినేరియో—G. A. దీర్ఘరోమ.

తారాగణము:

రౌడీ, శంకర్రావు—మాష్టర్ కబంధ.
అన్నపూర్ణ—మిస్. త్రిజట.
గంగారామ్ సేట్—మాష్టర్ గణపతి.
ప్రభావతి—మిస్. హిడింబ.
గిరికుమారి—మిస్. శూర్పణఖ.

యిది చదివి కుబేరుడు అమ్మ ఉద్దండుడా అప్పుడే పెద్దవాళ్లని చేపట్టినావే అన్నాడు. యింద్రుడు కోపముతో బ్రదర్ యిదిఅంతా నీవు చేసిన గమ్మత్తు లేకపోతే నేను ముందు నీతో ఫిలింపరిశ్రమ పెట్టాలంటే సరే అన్నావు నీదంతా నీళ్లు నమిలేవ్యాపారం అన్నాడు యింద్రుడు. యిప్పుడేమి పోయిందోయి మనము మరొకచిత్రం తీద్దాము అన్నాడు. నవ్వుతూ, బాగానేవుంది తీయవచ్చునుగాని ఒక్క చిక్కొచ్చింది. ఏమంటే నేను తీయబోయే 'నావిడో మేరేజ్' అనే ఫిలుముకు యాక్టర్లుదొరకక చస్తూవున్నాను. ప్రస్తుతం మనకి జుట్టువున్న విడోపనికిరాదు. అసలయిన కురిడీసరుకు కావాలి అన్నాడు. అదీకాకుండా మన స్వర్గలోకములో ఏ స్త్రీకూడా జుట్టు తీయించుకొనుటకు ఒప్పుకొనుటలేదు. అందుకనే భూలోకము సమస్తమైనవి తయారుగా దొరకుటచేతనే వారు ఎటువంటివైనా స్వభావసిద్ధముగా తీయగలుగుచున్నారు. నేను దండపాణి యాక్టర్లకోసము దెబ్బలాడుకొన్నాము. అందుచేత వానిద్వారా రావలసిన పుణ్యాత్ములనుకూడా రానిచ్చుట లేదు. దీనికి ఏదైనా ఆలోచన చెయ్యాలన్నాడు యింద్రుడు కోపముతో బల్లగుద్దుతూ. అంత కోపమువద్దు నామాటవిను ఏమంటే ఏదోవిధముగా ఫిలుముపరిశ్రమ వుద్ధరించుము వానితో రాజీపడుము. శంకరుని కొడుకందులో యాక్టరేకదా. అందుచేత ఆయన సిఫారసు చేయడు. ఇంక విష్ణువోఅంటే, మారుతి తన భక్తుడే కదా. అందుచేత ఆయన గోడమీద పిల్లి వాటంగా దాటిపోవును. కనుక అది పనిచేయదు. సరే యింక అందరికంటె పెద్దవాడు విధాతవున్నాడంటే అతని మానసికపుత్రుడు నారదుడు మ్యూజికల్ డైరెక్టర్ ఇందుచేత రాజీపడుట మంచిదన్నాడు కుబేరుడు. ఆల్ రైట్ ఆప్రాకారంగానే నేను చేస్తాను. రేపు అన్నాడు యింద్రుడు. కాని డబ్బుమాట ఏమిచెప్పావు అని అడిగాడు. సరే ఆలోచిస్తాను. ప్రస్తుతం ఏక్టర్ల కోసము 5000 వేల రూపాయిలు పుచ్చుకొనమని బ్యాంకుకు చెక్కుయిచ్చి తానూ యింద్రుడు వేడి తేనీరుత్రాగి తాను మిఠాయికిల్లీ యింద్రుడు కారాకిల్లీ తగిలించి నవ్వుతూ అయితే నీవు మా కందరకు గొప్ప డైరెక్టరవై పోతావు కాబోలునని పకాపక నవ్వడం మొదలెట్టాడు కుబేరుడు. అప్పుడు నేను వులిక్కిపడి మేల్కొని చూడగానే నా ఫ్రెండు పార్వతీశం నా గుర్రుకి నవ్వడం మొదలెట్టాడు.

Printed by B. Nagi Reddy at the B. N. K. Press, 43, Acharappan Street, G. T., Madras, and Edited and Published by A. N. Raghavachar, No. 32, Krishnappa Naick Tank St., G.T., Madras.